సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
గురువారం 8 ఫిబ్రవరి 2024 : పేజీలు 8

# ఆర్టీసీ ఇక నెంబర్ 1



- 800 మందికిపైగా కారుణ్య నియామకాలు
- మంత్రి పొన్నం ప్రభాకర్
- కొండాపూర్ ఎనిమిదో బెటాలియన్‌లో టీఎస్ఆర్టీసీ కానిస్టేబుల్స్ పాసింగ్ ఔట్ పరేడ్

కొండాపూర్,మేజర్ న్యూస్ : ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగుల సంక్షేమం దృష్ట్యా వివిధ రకాల ప్రమాదాల్లో మృతి చెందిన కుటుంబాల కోసం 800 మందికి పైగా కారుణ్య నియామకాలు చేపడుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బుధవారం కొండాపూర్ ఎనిమిదో బెటాలియన్‌లో టీఎస్ఆర్టీసీ కానిస్టేబుల్స్ పాసింగ్ ఔట్ పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్, ఇతర ఉన్నతాధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టీఎస్ఆర్టీసీని నంబర్ 1 రవాణా సంస్థగా మారుస్తామన్నారు.మహాలక్ష్మి స్కీం కింద ఇప్పటి వరకు 14.5 కోట్ల మంది మహిళలు ఉచితంగా మిగతా 2లో

## వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

### ఎమ్మెల్యే తలసాని



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: ఎన్నో సంవత్సరాల వరద ముంపు సమస్యకు ఎస్ఎన్‌డిపి కార్యక్రమం ద్వారా శాశ్వత పరిష్కారం చూపామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి బేగంపేట లోని బ్రాహ్మణ వాడి, వడ్డెర బస్తీలలో నాలా అభివృద్ధి పనులు, నూతనంగా చేపట్టిన రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. బస్తీలలో నూతనంగా నిర్మించిన రోడ్లతో వాటి రూపు రేఖలు మారిపోయాయి. తమ బస్తీలు ఇంత గొప్పగా అభివృద్ధి చెందుతాయని తాము కలలో కూడా ఊహించలేదని స్థానికులు ఎమ్మెల్యే శ్రీనివాస్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బ్రాహ్మణ వాడి లోని లైన్ 4 లో పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలం ప్రారంభం అవుతున్నందున నాలా లో మిగిలిన పూడిక తొలగింపు పనులు చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలంలో నాలా కు ఎగువ నుండి వచ్చే వరద కారణంగా పరిసర బస్తీలలోకి నీరు చేరి ఇండ్లు ముంపుకు గురయ్యేవని తెలిపారు. తమ సమస్యకు శాశ్వత పరిష్కారం మిగతా 2లో

## ఎస్టీపిని త్వరగా ప్రారంభించాలి

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నాచారం, మేజర్‌న్యూస్ : ఎస్టీపిని త్వరగా ప్రారంభించాలి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. నాచారం డివిజన్ పరిధిలోని హెచ్ఎంటినగర్ పెద్ద చెరువు వద్ద నిర్మిస్తున్న ఎస్టీపిని బుధవారం నాడు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతు నాచారం పెద్ద చెరువు వద్ద మిగతా 2లో

## ఆటో డ్రైవర్ల సమస్య పరిష్కరించాలి



### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ కు చెందిన ఆటో కార్మికులు శంభీపూర్ కార్యాలయంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. సంబంధిత అధికారులతో చర్చించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్సు ప్రయాణంతో మిగతా 2లో

# ఆర్టీసీ ఇక నెంబర్ 1





**మొదటి పేజీ తరువాయి :** ప్రయాణం చేశారని తెలిపారు. రద్దీకి అనుగుణంగా నూతన బస్సుల కొనుగోలు, సిబ్బంది నియామకానికి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని చెప్పారు. ఆర్టీసీ సంస్థను ప్రజలకు ఉపయోగపడే విధంగా మార్పులు చేర్పులు చేసే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు.అతి తక్కువ సమయం ఒక నెలలో సమర్థవంతంగా కానిస్టేబుళ్లకు శిక్షణ ఇచ్చిన టీఎస్ఎస్పీ అదనపు డీజీపీ స్వాతి లక్రా కి, కొండాపూర్ 8 వ బెటాలియన్ కమాండెంట్ సన్ని బృందానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ శిక్షణలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన ఎం. శిరీష (బెస్ట్ ఆల్ రౌండర్), సంకీర్తన (బెస్ట్ ఇండోర్), శిరీష, రిత్విక్ (బెస్ట్ ఔట్ డోర్)లకు ట్రోఫీలను అందజేశారు.ఈ పాసింగ్ ఔట్ పరేడ్ లో టీఎస్ఆర్టీసీ సీఓఓ డాక్టర్ రవిందర్, ఈడీ (అడ్మిన్) కృష్ణ కాంత్, 8వ బెటాలియన్ కమాండెంట్ సన్ని, అడిషినల్ కమాండెంట్ నారాయణ దాస్ తో పాటు శిక్షణ కానిస్టేబుళ్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## స్టార్ స్పోర్ట్స్ తెలుగు ఆధ్వర్యంలో వీఎన్ఆర్ విజెఐటిలో ఐపీఎల్ ఆన్ స్టార్ ప్రోమో కార్యక్రమం

నిజాంపేట్ మేజర్ న్యూస్ : వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇనిస్ట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో స్టార్ స్పోర్ట్స్ తెలుగు ఆధ్వర్యంలో బుధవారం ఐపిఎల్ ఆన్ స్టార్ పేరిట ఐపిఎల్ ప్రోమో కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ప్రముఖ క్రికెటర్లు ఎమెస్కె ప్రసాద్, ఇర్ఫాన్ పఠాన్ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్టార్ స్పోర్ట్స్ ప్రతినిధులు విద్యార్థులతో వినోదభరితమైన ఆటలు ఆడించారు. స్టార్ స్పోర్ట్స్ తెలుగు ఐపీఎల్ వ్యాఖ్యాత్రి విద్య విశాఖ ఎమెస్కె ప్రసాద్, ఇర్ఫాన్ పఠాన్ లతో చర్చ కార్యక్రమం







నిర్వహించగా, వారు ఐపీఎల్ తో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తమ క్రికెట్ కెరియర్ లోనే విశేషాలను పంచుకుంటూ మహేంద్ర సింగ్ ధోని, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి దిగజాలతో ఉన్న అనుబంధాన్ని తలుచుకున్నారు. విశేష ప్రజాదరణ పొందిన ఐపీఎల్ దేశీయ క్రికెట్ కి అందిస్తున్న సహకారాన్ని ఈ సందర్భంగా ఎమెస్కె ప్రసాద్ స్పష్టం చేశారు. గ్రీన్ రూమ్ లో అంతర్జాతీయ క్రీడాకాలతో ఒక జట్టుగా ఉన్నప్పుడు జరిగే సరదా సంభాషణలు, యువ క్రికెటర్లకు సీనియర్ల నుంచి దొరికే సలహాలు, మార్గదర్శనం ఎంతో ముఖ్యమని ఐపీఎల్ వల్ల అటువంటి అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని ఈ సందర్భంగా ఇర్ఫాన్ పఠాన్ అభిప్రాయపడ్డారు.

## బంజారా వాసులకు సంత్ సేవాలాల్ అందించిన సేవలు మరువలేనివి : డిప్యూటీ మేయర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : గిరిజన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు సంత్ సేవాలాల్ అని, బంజారా వాసులకు సంత్ సేవాలాల్ అందించిన సేవలు మరువలేనివని, ప్రతి ఒక్కరూ ఆయన స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ అన్నారు. బుధవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ వద్ద నూతనంగా నిరమనిస్తున్న సేవాలాల్ మహారాజ్ దివ్య మందిరాన్ని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా ఆరాధ్య దైవమైన శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్, జగదంబ దేవి భవ్య మందిరం త్వరగా పూర్తి చేయాలంటూ స్థానిక కార్పొరేటర్ బాలాజీ నాయక్ కి బంజారా కమిటీ వారికి తెలియజేశారు. తమకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అలాగే నా వంతు సాయం ఎల్లవుడు ఉంటుందని తెలిపారు.



## ఆటో డ్రైవర్ల సమస్య పరిష్కరించాలి

**మొదటి పేజీ తరువాయి :**

ఆటో డ్రైవర్లు జీవనోపాధి కోల్పోయారని, కుటుంబపోషణ కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు ఆటో ఈఎంఐలు చెల్లించలేని పరిస్థితి నెలకొందని, వెంటనే ప్రభుత్వం ఆటో డ్రైవర్లను గుర్తించి పదివేల జీవన వేతనం చెల్లించేందుకు చర్యలు తీసుకొని వేతన భద్రత కల్పించాలని ఆయన కోరారు. నియోజకవర్గ పరిధిలోని ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

**మొదటి పేజీ తరువాయి :** చూపాలని ఎన్నో సంవత్సరాలుగా కోరుతూ వచ్చారు. తెలంగాణ ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ఎస్ఎన్డిపి కార్యక్రమం చేపట్టి నగరంలోని అనేక నాలాల అభివృద్ధి పనులను చేపట్టిందని వివరించారు. సుమారు 45 కోట్ల రూపాయల వ్యయంతో బేగంపేట నాలా అభివృద్ధి పనులతో పాటు పరిసర కాలనీలలో మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ, నాణ్యత కలిగిన సిసి రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుండి పడుతున్న వరద ముంపు సమస్య కష్టాలు ఇక తొలగిపోయినట్లేనని ఆయన చెప్పారు. ఆయన వెంట కార్పొరేటర్ టి.మహేశ్వరి, డిసి శంకరయ్య, ఇఇ సుదర్శన్, ఎస్ఎన్డిపి ఇఇ శ్రీధర్, వాటర్ వర్క్స్ జిఎం వినోద్, డిజిఎం శశాంక్, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జనరల్ సెక్రెటరీ ఆరీఫ్, సీనియర్ నాయకులు టి.శ్రీహరి, నరేందర్ రావు, శేఖర్, కిషోర్, ఆకుల హరికృష్ణ తదితరులు ఉన్నారు.

## ఎస్టీపిని త్వరగా ప్రారంభించాలి

**మొదటి పేజీ తరువాయి :**

32 కోట్ల రూపాయల వ్యయంతో 17.5 ఎంఎల్డి సామర్థ్యంతో ఎస్టీపిని నిర్మించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కోడ్ రావడంతో ప్రారంభించలేదని తెలిపారు. మురుగునీటి శుద్ధి కేంద్రంను ప్రారంభిస్తే నాచారం పెద్ద చెరువులోకి వచ్చి చేరుతున్న మురుగునీరు శుద్ధి చేయబడతాయని తెలిపారు. మురుగునీరు శుద్ధి చేసి చెరువులోకి వదలడం వలన చెరువులో గుర్రపుడెక్క పెరగడం తగ్గుతుందని తెలిపారు. చుట్టు పక్కల కాలనీలలో దోమల బెడద తగ్గుతుందని తెలిపారు. అధికారులు వీలైనంత త్వరగా ఎస్టీపిని ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం సుబ్రహ్మణ్యం, డిజిఎం నాగేశ్వర్‌రావు, గ్రెటర్‌హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సాయిజెన్ శేఖర్, పోగుల వెంకటరమణారెడ్డి, విఠల్‌యాదవ్, కాటిపల్లి రవీందర్‌రెడ్డి, ఎర్రం శ్రీనివాస్‌రెడ్డి, టేకులపల్లి రాంచందర్, చంద్రశేఖర్, హెచ్ఎంటినగర్, సరస్వతినగర్ కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నాయి.

## నేటి నుంచి హైటెక్స్‌లో జీఎస్ఐ ఎక్స్‌పో 2024 ప్రదర్శన

**మూడు రోజుల పాటు ప్రదర్శన**

**జాతీయ అంతర్జాతీయ ఉత్పత్తుల వేదికగా ఎక్స్‌పో**

హైదరాబాద్,మేజర్ న్యూస్ : జీఎస్ఐఎక్స్పో 2024కు హైదరాబాద్ వేదిక అవుతోంది. ఎక్స్పో గెలాక్సియా ఆధ్వర్యంలో హైటెక్స్ గిఫ్ట్ అండ్ స్టేషనరీ ఇండియా 2024 పేరుతో మూడు రోజుల పాటు ప్రత్యేక ప్రదర్శన నిర్వహిస్తున్నారు. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో ఈనెల 8 నుంచి 10వ తేదీ వరకు జరిగే ఎక్స్పోలో దేశ విదేశాలకు చెందిన పలు బ్రాండింగ్ కంపెనీలు తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నట్లు ఎక్స్పో గెలాక్సియా ఇంచార్జ్ రాఖీ ముఖర్జీ తెలిపారు. స్వచ్ఛంద సంస్థ ది కార్పొరేట్ గిఫ్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీజీఏఐ) కు చెందిన సభ్యులు ఈ ఎక్స్పోలో పాల్గొంటున్నారు. ప్రతీ ఏటా రూ.4వేల కోట్ల విలువల ఇండియన్ స్టేషనీ ఇండస్ట్రీలో వచ్చిన విప్లవాత్మకమైన ప్రాడక్ట్స్, కొత్త బ్రాండ్లన్నింటిని ఒక వేదిక మీదికి తీసుకువచ్చి ఈ ఎక్స్పో నిర్వహిస్తున్నారు.ఈ ప్రదర్శనలో బ్రాండింగ్ మిషనరీలు, కెమెరాలు, హ్యాండీ క్రాఫ్ట్స్, నావెల్టీస్, ఫోటో ఫ్రేమ్స్, కంప్యూటర్, మొబైల్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, డ్రై ఫ్రూట్స్ , గిఫ్ట్ హ్యాంపర్స్, డెకోరేటివ్ ఐటమ్స్, కాస్ట్యూమ్స్, స్కూల్, కాలేజీలు, ఆఫీస్లకు సంబంధించిన స్టేషనల్లతో పాటు జర్నల్స్, ఆన్లైన్ పోర్టల్స్ ప్రదర్శనలో పాల్గొంటాయి. ఒక్క తెలంగాణలోనే 230 మిలిన్ డాలర్ల ఐటీ, సాఫ్ట వేర్ , బ్యాంకింగ్, ఫార్మా , అగ్రికల్చర్ కార్పొరేట్ గిఫ్ట్ బిజినెస్ జరుగుతుంది. హైదరాబాద్ కేంద్రంగా 500లకు పైగా ఐటీ కంపెనీలు, ఎంఎన్సీ కంపెనీలు, అదే విధంగా 2400 ఫార్మా కంపెనీలు ఉండడంతో కార్పొరేట్ గిఫ్ట్, స్టేషనరీ వ్యాపారం జరుగుతోంది. ఈనేపథ్యంలో హైదరాబాద్లో ఈ ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు ఎక్స్పో గెలాక్సియా ప్రతినిధి రాఖీ ముఖర్జీ వెల్లడించారు.

# మల్కాజ్ గిరి ఎంపీగా పోటీకి అవకాశం ఇవ్వండి

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్: మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి దరఖాస్తు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరుణంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు డిమాండ్ పెరిగింది. ఈ మేరకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసేవారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించడంతో 50 వేల రూపాయల డిడి తీసి దరఖాస్తు ఔత్సాహిక పోటీదారులు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందని ఇందులో భాగంగానే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఆరు హామీలను హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం 17 సీట్లలో 16 పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని దేశంలో సైతం అత్యధిక పార్లమెంట్ స్థానాలు గెలుపొంది రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసేవారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించడంతో 50 వేల రూపాయల డిడి తీసి దరఖాస్తు ఔత్సాహిక పోటీదారులు దరఖాస్తులు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందని ఇందులో భాగంగానే ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఆరు హామీలను హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం 17 సీట్లలో 16 పార్లమెంట్ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసు కుంటుందని దేశంలో సైతం అత్యధిక పార్లమెంట్ స్థానాలు గెలుపొంది రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో న్యూ బ్యాలెన్స్ ఫుట్‌వేర్ స్టోర్ ప్రారంభం

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఫుట్వేర్ రంగంలో పేరుగాంచిన న్యూ బ్యాలెన్స్ స్టోర్ ఇప్పుడు హైదరాబాద్ అందుబాటులోకి వచ్చింది. దేశంలోనే తొలి రిటైల్ స్టోర్ ని శరత్ సిటీ క్యాపిటల్ మాల్ లో బుధవారం ప్రారంభించారు. క్రీడాకారులకు, ఫ్యాషన్ ప్రియులకు కావలసిన రీతిలో లభించే ఫుట్వేర్ ను ఈ స్టోర్ లో అందుబాటు లో ఉంచారు. నగరవాసుల ఆలోచనలకు, అభిరుచికి అనుగుణంగా తొలి సారిగా రిటైల్ కాన్సెప్ట్ స్టోర్ ని హైదరాబాద్ లో అందుబాటులోకి వచ్చినట్లు సంస్థ కంట్రీ మేనేజర్ రాదేశ్వర్ దావర్ తెలిపారు. ఇక్కడికి వచ్చే వినియోగదారులు బ్రాండ్ యొక్క వినూత్న ఫ్రెష్ ఫోమ్, ఫ్యూయల్సెల్ టెక్నాలజీలను ప్రత్యక్షంగా అనుభవించే అవకాశాన్ని పొందుతారు. ఈ సేకరణలో 1080, 550, 327,9060 వంటి న్యూ బ్యాలెన్స్ ఐకానిక్ ఫ్రాంచైజీలు కూడా ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. వచ్చే నెలలో పూణేలో న్యూ బ్యాలెన్స్కి సంబంధించిన ఇదే విధమైన రిటైల్ కాన్సెప్ట్ స్టోర్ను ప్రారంభించనున్నాట్లు తెలిపారు. హైదరాబాద్లోని మా కొత్త స్టోర్ కేవలం రిటైల్ స్థలాన్ని మాత్రమే



సూచిస్తుంది. న్యూ బ్యాలెన్స్ అనుభవాన్ని మా కస్టమర్లకు మరింత చేరువ చేయడంలో మా నిబద్ధతకు ఇది నిదర్శనం అని దావర్ అన్నారు.

# వేసవి నేపథ్యంలో నీటి వృధాను సహించను



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : స్ట్రీట్ నెంబర్ 7 లో పగిలిపోయిన మంచినీటి పైప్ లైన్ కు హిమాయత్ నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ మరమ్మత్తులు చేయించి నీటి వృాఎధాను అరికట్టారు. బుధవారం బస్తీల పర్యటనలో భాగంగా... వెళుతున్న కార్పొరేటర్ కు పైపులైను పగిలి మంచినీరు వృాఎధాగా పోవడం గమనించారు. వెంటనే జలమండలి మేనేజర్ మహేందర్ రెడ్డి కి ఫోన్ చేసి సంఘటన స్థలానికి రప్పించారు. తన పర్యవేక్షణలో జిహెచ్ఎంసి కార్మికులతో పైపులైనుకు మరమ్మత్తులు చేయించి వృాఎధాగా పోతున్న నీటిని అరికట్టారు. నీరు ప్రాణంతో సమానం.. డివిజన్లో వృాఎధాగా నీరు పోతే సహించేది లేదని మేనేజర్ కు తెలియజేశారు. వేసవికాలం రానున్న నేపథ్యంలో ప్రజలం దరికీ తాగునీరు అందేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆజ్ఞాపించారు. డివిజన్లోని ప్రతి బస్తీకి మీరు అందాలని అన్నారు. ఈ విషయంపై రెండు రోజుల్లో జలమం డలి జిఎం ను కలిసి చర్చిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జి. రామన్ గౌడ్ ,మహేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎంపీ నిధుల ద్వారా బీదల బస్తీ గ్రౌండ్‌లో ఓపెన్ జిమ్ ఏర్పాటు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గంలో కేంద్ర మంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి తమ ఎంపీ నిధుల ద్వారా సీతాఫలమండి డివిజన్‌లోని బీదల బస్తీ గ్రౌండ్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేయడంతో పరిశీలించడానికి వచ్చిన అధికారులతో గ్రౌండ్ ను పర్యవేక్షించిన బీజేపీ నాయకులు కె. నాగేశ్వర్ రెడ్డి, ఎ.ఎస్. భాస్కర్‌గిరి, ధనుష్ కుమార దిలీప్ కుమార్, ఉపేందర్‌తో పాటు స్థానిక నాయకులు అనిల్, సుధాకర్, బబ్బి, వెంకట్, తదితరులు ఉన్నారు.



# మల్లారెడ్డి హాస్పిటల్‌లో ఇక నుండి ఉచితంగా వైద్య సేవలు

## తమ ఆసుపత్రిలో అమ్మాయి పుడితే 5 వేల రూపాయల డిడితో పాటు సిఎంఆర్ కిట్ - భద్రా రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్; మేడ్చల్ లోని మల్లారెడ్డి హాస్పిటల్ ఇకనుండి హైదరాబాద్ నగర వాసులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు మల్లారెడ్డి హాస్పిటల్ చైర్మన్ భద్రారెడ్డి, వైస్ చైర్మన్ ప్రీతి రెడ్డి ప్రకటించారు. ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ఇరువురు మీడియాతో మాట్లాడుతూ గత పద్నాలుగు ఏళ్లుగా మల్లారెడ్డి హాస్పిటల్ తరవున ఉచిత వైద్య సేవలు అందిస్తూనే ఉన్నామని, అయితే ఈ సేవలను మేడ్చల్ మల్కాజగిరి, కుత్బుల్లాపూర్, కంటోన్మెంట్, కూకుటపల్లి, ఉప్పల్, ఎల్.బి.నగర్ నియోజకవర్గ ప్రజలు మాత్రమే ఉపయోగించుకునే వారని, ఇక నుండి హైదరాబాద్ నగర వాసులకు లకు కూడా సేవలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఉచిత సేవలు నిరంతరంగా కొనసాగుతాయన్నారు. హైదరాబాద్ నగర ప్రజలకు పూర్తిగా అన్ని విభాగాలలో వైద్య సేవలు అందిస్తామని, ఇకనుండి మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు మాత్రమే కాకుండా హైదరాబాద్ నగరంలోని బి ఆర్ ఎస్ ఎం ఎల్ ఎ లు గెలిచిన నియోజకవర్గా లే కాకుండా మిగితా నోయోజకవర్గాల వారితో పాటు నగర వ్యాప్తంగా అందరికి కూడా ఉచితంగా వైద్య సేవలు అందించనున్నట్లు వారు తెలిపారు.జనరల్ మెడిసిన్, సర్జరీ,గైనకాలజీ విభాగం తరవున ఇప్పటికే ప్రసూతి సేవలు ఉచితంగా ఇస్తుండగా ఇకనుండి అమ్మాయి వుడితే ఐదు వేల రూపాయల డి డి తో పాటు కెసిఆర్ కిట్ లాగే సి ఎం ఆర్ కిట్ ను ఇవ్వనున్నట్లు ప్రీతి రెడ్డి తెలిపారు. చిన్న పిల్లలకు వచ్చే వ్యాధులకు చికిత్స తో పాటు, ఊపిరి తిత్తులు, గుండె సంబంధిత వ్యాధులకు, బ్రెయిన్, స్కిన్, ఆర్థో పెడిక్,ఆప్తాల్మాలజీ, ఈ ఎన్ టి వంటి అన్ని డిపార్ట్ మెంట్ లలో ఈ ఉచిత వైద్య సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.మంచి హై ఎండ్ ఎక్విప్ మెంట్ తో, సీనియర్ డాక్టర్ల ఆధ్వర్యంలో ఈ ఉచిత సేవలు కల్పిస్తున్నట్లు ప్రజలందరు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రా రెడ్డి, ప్రీతి రెడ్డి లతో పాటు డాక్టర్ లు రమణి, విశ్వేశ్వర శాస్త్రి,సిద్దప్ప గౌరవ్, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# అభినందన



అందెశ్రీ నీ రంగస్థల నటుడు దొంతి జంగయ్య గౌడ్ అభినందించారు.జయ జయ హే ..గీతం రాష్ట్ర ప్రభుత్వ గీతం కావడం పట్ల జంగయ్య గౌడ్ అభినందించారు. – ముషీరాబాద్ మేర్ న్యూస్

# ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఘనంగా రమాబాయి జయంతి వేడుకలు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: పార్సీగుట్ట ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో అంబేద్కర్ అమ్మ రామాబాయి 176 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్మీ నగర్ కాలనీలో థీమ్ పార్క్ ప్రారంభించిన ఎమ్మెల్యే జాఫర్‌సన్ హుస్సేన్ మేరాజ్



హైదరాబాద్ మేజర్ న్యూస్ : యాఖుత్ పుర నియోజకవర్గ పరిధిలోని ఐఎస్ సదన్ డివిజన్ లోని లక్ష్మి నగర్ కాలనీ లో లక్ష్మీ నగర్ కాలనీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో థీమ్ పార్క్ ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న ప్రతి పెండింగ్ పనులను త్వర త్వరగా పూర్తి చేస్తామన్నారు. లక్ష్మి నగర్ కాలనీ థీమ్ పార్కును ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. దాదావు రెండు కోట్ల వ్యయంతో పార్కును నిర్మించినట్టు తెలిపారు. పార్క్ లో ఉన్న లైటింగ్ ప్రాబ్లం ని కూడా అతి త్వరలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఉదయం మరియు సాయంత్రం వేళ పార్క్ లో జాగింగ్ మరియు యోగా లాంటివి చేయడం వల్ల ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారు అని అన్నారు. తనకు సమయం వేళలో లక్ష్మి నగర్ పార్కులో తను కూడా జాగింగ్ చేస్తానన్నారు. ఐఎస్ సదన్ డివిజన్ లోని పలు కాలనీస్ అధ్యక్షులు వచ్చి వాళ్ల కాలనీలో ఉన్న సమస్యలను స్వయంగా ఎమ్మెల్యే కీ చెప్పుకున్నారు. ముఖ్యంగా డివిజన్లో రోడ్లు మరియు డ్రైనేజ్ సమస్యలు ఉన్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి, సంతోష్ నగర్ కార్పొరేటర్ ముజాఫర్ హుస్సేన్, జిహెచ్ఎంసి డిసి నాగలక్ష్మి, భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్ రెడ్డి, ఎంఐఎం పార్టీ ఐఎస్ సదన్ డివిజన్ ఇంచార్జ్ షైక్ యునస్, కాలనీ అసోసియేషన్ సభ్యులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతమ్మ భయపడితే షర్మిల 3200 కిలోమీటర్ల పాదయాత్ర చేసింది

▶▶ సజ్జల సలహాలతో వైయస్సార్సీపి పతనం ▶▶ భారతమ్మ భయపడితే షర్మిల 3200 కిలోమీటర్లు పాదయాత్ర చేసింది
▶▶ 2004 లో జగన్ ఎందుకు లోక్ సభకు పోటీ చేయలేదు ▶▶ సర్వేల్లో జగన్ చిత్తుచిత్తుగా ఓడిపోతాడని ఫలితాలు వస్తున్నాయి
▶▶ 26 సీట్లు రావడమే గగనంగా ఉంది ▶▶ కెవిపిని కొండ సురేఖతో జగన్, సజ్జల కలిసి తిట్టించారు ▶▶ అసెంబ్లీ స్థానాలు మార్చిన 68 మందిలో 30 మందికి టికెట్ రాదు ▶▶ రోజా, రజినీకి జగన్ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడు ▶▶ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావు వెల్లడి

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సోషల్ మీడియాలో షర్మిల, ఇతర కుటుంబ సభ్యుల పై అసత్య ఆరోపణలు చేస్తున్న వారిపై ముఖ్యమంత్రి జగన్ చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడారు. సజ్జల పార్టీ అంటే కుటుంబం కాదని అంటున్నాడు, కానీ ఒకే కుటుంబంలో శివరామిరెడ్డి నలుగురు సోదరులు ప్రజాప్రతినిధిగా వైఎస్సార్సీపీలో వ్యవహరించటం లేదా అని ప్రశ్నించారు. జగన్ జైలులో ఉంటే పాదయాత్ర చేసేందుకు భారతమ్మ భయపడితే షర్మిల, జగన్ కు అండగా 3200 కిలోమీటర్లు పాదయాత్ర చేసిందని గుర్తు చేశారు. షర్మిల పాదయాత్రను భారతి ఏనాడు పరామర్శించలేదని చెప్పారు. 2004లో వైఎస్ పాదయాత్ర చేస్తున్న సమయంలో కూడా జగన్ ఏనాడు తండ్రిని పరామర్శించలేదని అన్నారు. 2004 లోక్ సభ ఎన్నికల్లో జగన్ ఎందుకు పోటీ చేయలేదని అడిగారు. సజ్జల సలహాలతో వైయస్సార్ సిపి పార్టీ రోజురోజుకు ఏపీలో దిగజారి పోతుందని వెల్లడించారు. కేవీపీని కొండా సురేఖతో జగన్, సజ్జల కలిసి తిట్టించారని గుర్తు చేశారు. జగన్ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో జగన్ కు ప్రతిపక్ష హోదా కూడా కష్టమేనన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని మందు బ్రాండ్లు ఏపీలో ఉన్నాయని ,ఇవి తాగి దాదావు 2 వేల కుటుంబాలు అసువులు భాశారని ఆవేదన చెందారు. ఏపీలో వివిధ సంస్థలు చేపట్టిన 20 సర్వేల్లో, జగన్ చిత్తుచిత్తుగా ఓడిపోతున్నాడని తెలిపాయన్నారు. నవరత్నాలు, వాలంటీర్లతో ఏపీ ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. జగన్ కు 26 సీట్లు రావడమే గగనమని ఎద్దేవా చేశారు. నగరి రోజా , గుంటూరు రజినికి టిక్కెట్లు దక్కడం కష్టమేనని చెప్పారు. అసెంబ్లీ స్థానాలు మార్చిన 68 మందిలో 30 మందికి జగన్ టికెట్లు ఇవ్వడని వెల్లడించారు. స్థానాలు మార్చిన ఏపీలో జగన్ పై ఉన్న



వ్యతిరేకత తగ్గదని గుర్తు చేశారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, గతంలో మాట్లాడుతూ జగన్ ని నమ్ముకుంటే పచ్చి మంచినీళ్లు కూడా పోయడని అన్నట్లు గుర్తు చేశారు. జగన్ ఏకపక్ష నిర్ణయాలతో ఆంధ్ర రాష్ట్ర ప్రజలను అన్ని రంగాలలో దివాలా తీయించాడని వాపోయారు. కనుక జగన్ కుటుంబ సభ్యుల పై తన అనుచరులతో బురద చల్లడం మానుకొని కళ్ళు తెరిచి వాస్తవాలు గ్రహించాలని స్పష్టం చేశారు.

# ముదిరాజుల సంక్షేమానికి రూ.10వేల కోట్లు కేటాయించాలి

- ముదిరాజ్ సంక్షేమ సమితి రాష్ట్ర కార్యదర్శి గోనెల కుమారస్వామి ముదిరాజ్ - ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి - కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి - బీసీ-డీ నుంచి బీసీ-ఏ జాబితాలోకి చేర్చాలి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ముదిరాజుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం రూ.10వేల కోట్లను కేటాయించాలని ముదిరాజ్ సంక్షేమ సమితి రాష్ట్ర కార్యదర్శి గోనెల కుమారస్వామి ముదిరాజ్ డిమాండ్ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ఈ విషయమై మాట్లాడుతూ ముదిరాజులు బీసీ రిజర్వేషన్లలో జరిగిన అన్యాయం కారణంగా రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెను కబ డిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. 2009లో జీఓ 15 ద్వారా బీసీ-డీ జాబితాలో నుంచి బీసీ-ఏ జాబితాలో చేరిన తమ సామాజికవర్గానికి ఆ ఆనందం ఎక్కువ కాలం నిలవలేదన్నారు. గత 14 సంవత్సరాల నుంచి తమ న్యాయమైన హక్కు కోసం పోరాడతా తమను బీసీ-ఏ జాబితాలో చేర్చేందుకు సుప్రీం కోర్టు 2022లో మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. అయితే నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ-ఏ జాబితాలో చేర్చకుండా మీనమేషాలు లెక్కిస్తూ ముదిరాజులను మోసం చేసిందన్నారు. దీంతో ఎన్నికల్లో తమ సామాజికవర్గం వారికి తగిన బుద్ధి చెప్పిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ అంశాల్లో ముదిరాజులను బీసీ-ఏ జాబితాలో మార్చే అంశాన్ని కూడా ప్రకటించారని గుర్తుచేశారు. ఇచ్చిన హామీ ప్రకారం వెంటనే బీసీ-ఏ జాబితాలోకి మార్చాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే తమ ప్రధాన కులవృాఎత్తిని వదిలి ఎంతో మంది ముదిరాజులు రోజువారీ కూలీలుగా, వీధి వ్యాపారులుగా ఇతర రెక్కల కష్టంతో బ్రతుకులీడుస్తున్నారని తెలిపారు. వారిని ఆదుకుని ముదిరాజుల అభ్యున్నతికి బాటలు వేయాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# 10న విశ్వబ్రాహ్మణ ధర్మ పీఠం మహా సభ..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ -బొజ్జ జయసేన మెమోరియల్ హాల్,(వెంకటేశ్వర కాలనీ కమ్యూనిటీ హాల్)నారాయణ గూడ, హైదరాబాద్'విశ్వబ్రాహ్మణ ధర్మ పీఠం' 1974 లో స్థాపించబడిన విషయం పెద్దలందరికీ తెలిసినదే. అంటే ఈ ఏడాది 2024 కి యాభై ఏళ్ళు అవుతాయి. అందువల్ల ఈ సంవత్సరం 'విశ్వబ్రాహ్మణ ధర్మ పీఠం' స్వర్ణోత్సవాలు జరుపుకోవలసి ఉంది. కాబట్టి ఈనెల 10న శనివారం నాడు జరిగే మాస సభలో ఈ ఉత్సవాల ఏర్పాట్ల గురించి చర్చించ వలసి ఉంది. అందువల్ల ధర్మ పీఠం అభివృాఎద్ధిని కోరే పెద్దలందరూ, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరుకావాలని కొన్యాల శివానందం,ప్రధాన సంచాలకులు, విశ్వబ్రాహ్మణ ధర్మ పీఠం,ఓ ప్రకటనలో పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘం ప్రతినిధులను అభినందించిన శేరి సతీష్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రభాకర్ రెడ్డి నగర్, రామ్ రెడ్డి నగర్, మసీద్ గడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా అబ్దుల్ భాఖీ, సెక్రటరీ గా ధత్తు ముదిరాజ్ , సభ్యులు రామ్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. అనంతరం సతీష్ రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ సంఘాల ప్రతినిధులు బస్తీ సమస్యల విషయంలో చొరవ తీసుకొని అభివృాఎద్ధి కార్యక్రమాల్లో చేపడుతూ సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని సూచించారు. అబ్దుల్ భాఖీ ని గెలువుకోసం సహకరించిన రామ్ రెడ్డి, విష్ణు, రమేష్ విహారి తదితరులకి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బసిరెడ్డి బ్రహ్మానంద రెడ్డి, దేంది అరవింద్ రెడ్డి, కొమ్ము బాబు, మొయిజ్, అల్లాపూర్, నాగ పాల్గొన్నారు.

## ఘనంగా మాతా రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి



బోరబండ , మేజర్ న్యూస్ : బోరబండ డివిజన్ ఎస్ ఆర్ టి నగర్ లో అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ బోరబండ డివిజన్ అధ్యక్షులు పవనం శివ శంకర్ ( బొట్టు శివ) ఆధ్వర్యంలో మాతా రమాబాయి అంబేద్కర్ 126వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ జై భీమ్ యాదగిరి బోరబండ డివిజన్ జనరల్ సెక్రెటరీ గోపాసు దశరథ్, లక్ష్మణ మూర్తి, అబ్బాస్, తులసిరామ్, కాశిరాం, శంకర్, ఓబుల్ రెడ్డి, నారాయణ రెడ్డి, పద్మ, సునీత, కౌసల్య, అలివేల సావిత్రి తదితరులు పాల్గొనడం జరిగింది

## రమాబాయి స్ఫూర్తి ప్రతి మహిళలో రగలాలి

కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వా



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మాత రమాబాయి అంబేద్కర్ 126వ జయంతినీ నేతాజీ నగర్ కాలనీ లో నీ అంగన్వాడి సెంటర్ లో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ వైస్ చైర్మన్ ఎం వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గన్ ఫౌండ్రీ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ పాల్గొని మాత రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రమాబాయి స్ఫూర్తి ప్రతి మహిళలో రగలాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కు వెన్నంటూ ఉంటూ సమాజ సేవలో తన జీవితాన్ని చివరి వరకు కొనసాగించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాల జేఏసీ వైస్ చైర్మన్ టి అనిల్, జేఏసీ వైస్ చైర్మన్ మద్దెల ప్రభాకర్, మాజీ కమిటీ సభ్యులు శివకుమార్ , అడ్వకేట్ డి సుధాకర్, అశోక్, బి.ఎస్.పి శేఖర్, అంగన్వాడి టీచర్ మనోరమ, రాజేశ్వరి ,రేఖ ,శ్రీలక్ష్మి చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ ప్రభుదాస్



నాచారం, మేజర్‌న్యూస్ : అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ ప్రభుదాస్. మీర్‌పేట్–హెచ్‌బీ కాలనీ డివిజన్ మంగాపురం కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ బుధవారం నాడు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు మీర్‌పేట్– హెచ్‌బీ కాలనీ డివిజన్ మంగాపురం కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనులలో నాణ్యత లేకుంటే సహించేదిలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, కాలనీ అధ్యక్షులు అశోక్‌రెడ్డి, కనకయ్య, సురేష్‌బాబు, సాయికుమార్, శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటేషన్లు ఏకపక్షంగా రద్దు చేయడాన్ని వ్యతిరేకించిన,వైద్య ఆరోగ్యశాఖ ట్రేడ్ యూనియన్స్ క్యాడర్ అసోసియేషన్స్, ఉద్యోగస్తులు

PH&MEU, TS,
3194, INTUC

హైదరాబాద్ ,మేజర్ న్యూస్ : వైద్య ఆరోగ్యశాఖ లో మధ్యంతరంగా వర్క్ ఆర్డర్లను,డిప్యూటేషన్లు ఏకపక్షంగా రద్దు చేయడాన్ని వైద్య ఆరోగ్యశాఖ లోని అన్ని ట్రేడ్ యూనియన్లు క్యాడర్ అసోసియేషన్ లు, ఉద్యోగస్తులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశారు. 317 జీవో ద్వారా ఉద్యోగస్తులందరూ వివిధ జిల్లాలకు అలాట్ కావడం మూలంగా, గత ఆరు సంవత్సరాల నుండి సాధారణ బదిలీలు లేకపోవడంతో,వర్క్ ఆర్డర్లు పొంది తమకు అనుకూలమైన ప్లేసులలో పనిచేస్తున్నారని పేర్కొన్నారు. కొంతమంది దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, స్పౌస్ గ్రౌండ్లలో ఉన్న వారిని కూడా అవకాశం ఇవ్వకుండా, ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల్లో.. ఒక్కరోజు కూడా సమయం ఇవ్వకుండా ఉండటాన్ని తప్పుబట్టారు. అకాడమిక్ ఇయర్ మధ్యలో ఇలాంటి ఉత్తర్వులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని అవేదన వ్యక్తం చేస్తున్నారు. దీని పై రాష్ట్ర ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి అకాడమిక్ ఇయర్ పూర్తి అయ్యేవరకు సమయం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా సాధారణ బదిలీలను చేపట్టాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరికలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా అభివృాఎద్ధి కార్యక్రమాలకి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు వెలువెత్తుతున్నాయని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాజీవ్ గృాఎహకల్ప కు చెందిన సుధాకర్, నవాబి, దామోదర్, రవి, శ్రీను, పద్మ, రమేష్, లక్ష్మణ్, వరలక్ష్మి, గణేష్ వారి మిత్ర బృాఎందం కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో కొలన్ శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ గృాఎహకల్పకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం అయిన కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండిలో ఎస్పీడీసీఎల్ కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో కార్పొరేటర్ సామల హేమ సమావేశం అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అమలుకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులకు అందరికీ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రానున్నది ఎండాకాలం సందర్భంగా కరెంట్ కోతలు లేకుండా అలాగే ట్రాన్స్ఫార్మర్ మరమత్తులు చేయాలని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైన చోట నూతన కరెంట్‌పోల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఎన్నికల హామీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఎప్పటినుండి అమలు అవుతుంది అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికే అని వినికిడితో ప్రజలు ఆందోళనకు గురై కార్పొరేటర్ కార్యాలయానికి వచ్చి వెళ్తున్నట్లు తెలిపారు. త్వరగా అధికారులు వివరాలు వెల్లడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీ మహేష్, ఏఈ శ్రీకాంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బాలాజీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో రూ. 100 కోట్ల భాగస్వామి చెల్లింపులను చేరుకున్న ఫిన్‌టెక్ ప్లాట్‌ఫారమ్ గ్రోమో

**● తెలంగాణలో రూ. 3.7 కోట్ల పార్టనర్ ఎర్నింగ్స్ అందజేసింది ● తమ 5వ సంవత్సరం వార్షికోత్సవం సందర్భంగా గ్రోమో భారతదేశం అంతటా తమ భాగస్వాములకు అదనంగా రూ.100 కోట్లను పంపిణీ చేస్తుంది. ● రాష్ట్రంలో 14,800 మంది సంపాదన భాగస్వాములతో తెలంగాణలో 1.03 లక్షల మంది భాగస్వాములు ఉన్నారు ● అత్యాధునిక సాంకేతికత, అంతర్నిర్మిత అల్గారిథమ్లు ప్రజలకు ఉత్తమమైన ఆర్థిక ఉత్పత్తులను సిఫార్సు చేయడంలో సహాయపడతాయి**

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఫైనాన్షియల్ ఉత్పత్తుల పంపిణీని సులభతరం చేసే ఫిన్టెక్ ప్లాట్ఫారమ్ అయిన గ్రోమో, 5 సంవత్సరాల మైలురాయిని పూర్తి చేస్తున్న సందర్భంగా భారతదేశంలోని తన విలువైన భాగస్వాములకు రూ. 100 కోట్ల చెల్లింపులను చేసినట్టు ప్రకటించింది. తెలంగాణలో, కంపెనీ తన 14800 గ్రోమో భాగస్వాములకు రూ. 3.75 కోట్లకు పైగా చెల్లింపులను చేసింది. తెలంగాణలో, 1.03 లక్షల మంది భాగస్వాములు గ్రోమో లో చేరారు. గత 5 సంవత్సరాలలో క్రెడిట్ కార్డ్ల కోసం 43%, సేవింగ్స్ ఖాతా కోసం 39% మరియు పర్సనల్ లోన్ కోసం 13%తో తెలంగాణలో డిమాండ్ ఎక్కువగా ఉంది. భారతదేశం అంతటా మా భాగస్వాములకు రూ. 100 కోట్లు కంటే ఎక్కువ ఆదాయాన్ని ఆర్జించేలా చేయడం పట్ల మేము చాలా గర్వపడుతున్నాము. గత సంవత్సరంలో తెలంగాణలోని కీలక రంగాలలో 4 రెట్లు వృాఎద్ధిని గమనించాము, 14800 మంది సంపాదన భాగస్వాములను చేరుకున్నాము అని గ్రోమో సహ వ్యవస్థాపకుడు దర్పన్ ఖురానా అన్నారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించ్ డం ద్వారా, మేము తెలంగాణ అంతటా విజయవంతంగా మా పరిధిని విస్తరించాము. తెలంగాణలో మా విస్తరణ వ్యూహంలో కీలక అంశంగా, రాబోయే సంవత్సరంలో మా వర్క్ఫోర్స్ను పెంచాలని మరియు మొత్తం వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరిచే వినూత్న ఉత్పత్తులను పరిచయం చేయాలని మేము కోరుకుంటున్నాము, అని గ్రోమో సీఈఓ సహ వ్యవస్థాపకుడు అంకిత్ ఖండేల్వాల్ తెలిపారు. పునీత్ భాటియా, హెడ్–ఏజెన్సీ, జనరల్ ఇన్సూరెన్స్ మాట్లాడుతూ , గ్రోమో తో అనుబంధం కలిగి ఉండటం ద్వారా దేశంలోని ప్రతి మూలకు మేము సౌకర్యవంతంగా చేరుకోగలుగుతున్నాము అని అన్నారు.

## ‘ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి’-ఆళ్ళరామకృష్ణ



దక్కన్ హెరాల్డ్ ఎడిట్ విజుచేతన్‌ను ఢిల్లీలో ఓబీసీ హక్కుల పరిరక్షణ వేదిక అధ్యక్షుడు ఆళ్ళరామకృష్ణకలిసారు.ఢిల్లీలో కులగణన ధర్నాలోనూ,బీజేపేతర పార్టీలు పాలించే రాష్ట్రలకు కేంద్రప్రభుత్వం నిధులు అందజేయాలని చేస్తున్న ధర్నాలో ఆయనపాల్గొన్నారు విలువలతో కూడిన వాస్తవాలను ,రాజకీయాలను పత్రికలు ప్రజలకు అందించాలని కోరారు.ప్రజాస్వామ్యపు సంప్రదాయాలను విలువలను పత్రికలు వ్యాప్తిచేయాలని కోరారు.ప్రజాస్వామ్యం వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. **–ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

## నేడు చైతన్యరథం నాటిక ప్రదర్శన



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : రాధా ఆర్ట్స్ అసోసియేషన్ 25వ వార్షికోత్సవం నేడు ఫిబ్రవరి 8న సాయంత్రం 6గం.లకు నెహ్రూనగర్ మల్లాపూర్‌లో నిర్వహిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర చలన చిత్రటీవీనాటక అభివృద్ధిరంగ సంస్థ సౌజన్యంతో ఈ కార్యక్రమంనిర్వహిస్తున్నారు. ప్రముఖ నటీమణి,చలాకీతార,సహజనటి,నట చంద్రకళ బిరుదు గ్రహీత జి.మనుప్రియ ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మాడుగుల కృష్ణమోహన్ రచించిన చైతన్యరథం నాటికను ప్రదర్శిస్తున్నారు.

# ‘కంజీర’ సాయికృష్ణ



డా.సాయికృష్ణరంగ ఎంఎ టీపీటీ పీహెచ్‌డీ చేసారు.ఉపాధ్యాయునిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.జోగిపేట స్వస్థలం.సంగీమంటే సాయికృష్ణకు ప్రాణం. తెలంగాణ వాయిద్యం కంజీరపై ప్రావీణ్యంసాధించారు.తబలా ,డోలక్‌లోనూ ప్రవేశం ఉంది.10యేళ్ళుగా టీచర్‌గా పనిచేస్తున్నారు. ఆగఖాన్ అకాడమీలో సంగీతం నేర్పుతున్నారు. కంజీరతో మంచి కీర్తిసాధిస్తున్నారు.– ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్



మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం వేంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పరిశీలించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ చారి మరియు కాలనీ అధ్యక్షులు అశోక్ రెడ్డి, కనకయ్య, సురేష్ బాబు, సాయి కుమార్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్‌ల సేవలు అభినందనీయం

- 5 సంవత్సరాల సర్పంచ్ అవకాశం సువర్ణ అధ్యాయం
- మాజీ మంత్రి, శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి
- సర్పంచ్‌ల సేవలను అభినందించిన జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి











కందుకూరు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 07):ఐదు సంవత్సరాల సర్పంచ్‌ల పదవికాలం సువర్ణ అధ్యామని, పదవికే విరమణ కాని ప్రజా సేవకు కాదని జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితాహరినాథ్‌రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు సబితాఇంద్రా రెడ్డిలు అన్నారు. బుధవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో వెంకట్రాములు అధ్యక్షతన ఐదేళ్ళ పదివికాలం పూర్తి చేసకున్న కందుకూరు మండల సర్పంచ్ సర్పంచ్‌ల వీడ్కోలు సభకు ముఖ్యఅతిథులుగా హజరై ఘనంగా సన్మానించారు.

ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మానస పుత్రిక పల్లెప్రగతితో ప్రగతి ఫలాలు పల్లెకు చేరాయని అన్నారు.కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ గ్రామాలుగా ప్రకటిస్తే 20 గ్రామాలు తెలంగాణ నుండి ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. స్వచ్ఛ గ్రామాలుగా తీర్చి దిద్దడం వెనుక సర్పంచ్ శ్రమ వెలకట్ట లేనిదని కొనియాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏ పథకం ప్రవేశ పెట్టిన సర్పంచ్‌లు చాలెంజ్ తీసుకుని సకాలంలో పూర్తి చేయడం అభినందించ దగ్గ విషయమన్నారు. కరోనా కష్ట కాలంలో ప్రాణాల సైతం లెక్క చేయకుండా ప్రజల ప్రాణాలను రక్షించారని అభినందించారు. కేసీఆర్ అందించిన సహకారంతో గతంలో ఎన్ని లేని విధంగా గ్రామ నర్సరీలు, డంపింగ్ యార్డులు, పల్లెప్రకృతి వనాలు, ట్రాలీలు, ట్యాంకర్లు, వైకుంతదామాలు, క్రీడా ప్రాంగణాలు వంటి సౌకర్యాలను కల్పించారని తెలిపారు. భవిష్యత్ తరాలకు పర్యావరణం రక్షించడానికి హరిత విప్లవానికి నాంది పలికారని పేర్కొన్నారు. సకల సౌకర్యాలు కల్పిస్తూ గ్రామాల భవిషత్‌కు బాటలు వేశారని, గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం దిశగా తీర్చిదిద్దారని కితాబిచ్చారు. ఐదేళ్ళ పదవికాలం ద్విగిజయంగా పూర్తి చేసుకున్న సర్పంచ్‌లు, ఉసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు అభినందనలు తెలిపారు. గ్రామాల ప్రథమ పౌరులుగా మీ సేవలు అమోఘం అని మీసేవలకు గుర్తింపుగా రిజర్వేషన్లు, అన్ని అవకాశాలు కలిసి వచ్చి తిరిగి ప్రజా క్షేత్రంలోకి తిరిగి రావాలని ఆకాంక్షించారు.

★సర్పంచ్‌లు మాట్లాడుతూ... ప్రజాసేవకు ప్రజలు కల్పించి సదాకాశం గుర్తింపు సంతృప్తిని ఇచిందని అన్నారు. మంత్రి సబితాఇంద్రారెడ్డి, జడ్పీ చైర్మన్ అనితారెడ్డి, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, ఎంపీపీ మంద జ్యోతి పాండు, అధికారుల సహకారం, గ్రామ ప్రజలు, పారిశుధ్యకార్మికుల భాగస్వామ్యంతో గ్రామాలను అభివృద్ధి వైపు తీసుకెళ్ళామని ఈసందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, సర్పంచ్‌లు కాకి ఇందిరమ్మ, డిల్లీ సరళమ్మ, పల్లె వసంత,ఆర్.విజయ, బ్రాహ్మణపల్లి జ్యోతి, గొరిగె కళమ్మ, అనిత, ఆదర్ల గీతేశ్వరి, పొలమోని శ్రీలత, పొలమోని బాలమణి, సదాలక్ష్మి, శమంతకమణి, యాచారం సుగుణమ్మ, వాసవిరేఖ, గోవర్ధన్, ప్రభాకర్, శ్రీనివాస్, మల్లారెడ్డి, రామ కృష్టారెడ్డి, గోపాల్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, రామ చంద్రారెడ్డి, సుమన్ నాయక్,సాయిలు, మహేష్, శ్రీనివాస్ చారీ,సోమ్లా నాయక్, బాలకృష్ణ, పరంజ్యోతి,ఎంపీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, రాములు, ఇందిరదేవేందర్,రాజమ్మ, ఎల్మటి లక్ష్మి దేవేందం రెడ్డి, మాజీ జడ్పీటీసీ పెద్దరామయ్య,నాయకులు కాకి దశరథ, జయేందర్, దామోదర్ గౌడ్, మేఘనాథ్‌రెడ్డి, చంద్రశేఖర్, పాండు గౌడ్, గొరిగె రాజు, సదానంద్ గౌడ్, బర్కం వెంకటేష్, కార్తిక్, దీక్షిత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# 16న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు రావుల జంగయ్య
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు శ్యామ్ సుందర్
- చీదేడ్‌లో ఇంటింటికి కరపత్రంతో ప్రచారం



మంచాల, మేజర్ న్యూస్ (పిబ్రవరి 07) : కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న జరిగే దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు రావుల జంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట నాయకులు శ్యామ్ సుందర్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని చీదేడ్ గ్రామంలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ , వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాసిందన్నారు. 12 గంటల పని విధానంతో కార్మికులను వెట్టి చాకిరి చేయించాలని కుట్రలు చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్లకు కట్టబెట్టి దేశ భవిష్యత్తుని ప్రశ్నార్ధకంగా మార్చి దేశ సంపదను కార్పోరేట్లకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. ఈ నెల 16 న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకయ్య, సీఐటీయు నాయకులు జంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తెలకపల్లి రవి, నాయకులు సువర్ణ, బాలమణి, శ్యామలమ్మ, రామకృష్ణ, సత్యనారాయణ, యాదయ్య,తుషారాణి, నాగిళ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

## సిఐ గురువారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి07):పహాడీ షరీఫ్ నూతన సీఐ గురువారెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ. మంగళవారం 18 వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీనారాయణ స్థానిక నాయకులు గుండు నర్సింగ్,కే శ్రీకాంత్ తదితరులు కలిసి సిఐ గురువారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సిఐని కోరారు.

## చిరంజీవిని సన్మానించిన తూళ్ల వీవేందర్‌గౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 7): ప్రముఖ సినీ నటులు, మా నాన్న దేవేందర్ గౌడ్ సన్నిహితులు అయిన మెగాస్టార్ చిరంజీవిని వారి నివాసంలో కలిసి కేంద్ర ప్రభుత్వం ఆయనకు దేశ అత్యున్నత పౌర పురస్కారాల్లో రెండవది ఐన పద్మ విభూషణ్ ప్రకటించిన నేపథ్యంలో తూళ్ల వినయేందర్‌గౌడ్ దంపతులు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్‌గౌడ్ దంపతులు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా వీరేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. మా నాన్న దేవేందర్ గౌడ్‌తో తనకు వున్న అనుబంధాన్ని గుర్తు చేశారు. ఆయన మాతో ఎంతో ఆత్మీయంగా మాట్లాడరని ఎంతో సంతోషం కలిగిందని అన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారిణి



ఆమనగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 7 )యాసంగి పంటల పరిశీలన లో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని.విఠాయిపల్లి గ్రామంలో వరి, జొన్న, వేరుశనగ మొదలగు పంటలను ఆమనగల్లు వ్యవసాయ అధికారిని అరుణకుమారి పరిశీలించారు. ఇందులో భాగంగా నాట్లు వేస్తున్న రైతులతో మాట్లాడి వరి పంటలో కొసలు తుంచి నాటడం వల్ల కాండంతొలచు పురుగు గుడ్లు పెట్టడం నివారించవచ్చని రైతులకు సూచించనైనది తద్వారా కాండంతొలచు పురుగు ఆశించడం నుండి వరి పంటను కాపాడుకోవచ్చని రైతులకుసూచించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి మీనాక్షి, రైతులు నారమని పార్వతమ్మ, జంగమ్మ, పూరటిటి లక్ష్మి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 7 ) ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరువుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. డిటిడిఈఓగా ఎం. శిరీష, ఏటిడిఓగా ప్రీతి, ప్రధానోపాధ్యాయులుగా శివాని వ్యవహరించారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన బాలికల ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రామచంద్రయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో మంజూరైన
# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## జోనల్ కార్యాలయంలో అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష సమావేశం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి జోనల్ సర్కిల్ కార్యాలయంలో శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శబరిష్ , డిప్యూటీ కమిషనర్ రజనీకాంత్ రెడ్డి ల అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో కార్పొరేటర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం నియోజకవర్గ పరిధిలో మంజూరైన అభివృాఎద్ధి పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే గాంధీ ఆదేశించారు.నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లో అసంపూర్తిగా ఉన్న అభివృాఎద్ధి పనులను పూర్తి చేయాలనీ, నిధులు విడుదల చేయా లనీ కోరారు.అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృాఎద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మ తులు చేపట్టాలని,అభివృాఎద్ధి విషయంలో అధికారు లతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృాఎషి చేయాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారు కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,, హమీద్ పటేల్,,శ్రీకాంత్ , రాగం నాగేందర్ యాదవ్ , మెట్టు కుమార్ యాదవ్ ,జి.హెచ్.ఎం.సి, డిఈలు, ఏఈలు, జి.హెచ్.ఎం.సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఇండియాకు
# ఐటీ హబ్‌గా మారింది

## నెదర్లాండ్స్ అంబాసిడర్ మారిసా గెరాడ్స్



సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఐటీ రంగంలో హైదరాబాద్ఇండియాలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు పొం దిందని ఇక్కడ పెట్టుబడులకు, ఉపాధికి మంచి అవకా శాలున్నాయని నెదర్లాండ్స్ ఇండియా భూటాన్, నేపాల్ అంబాసిడర్ మారిసా గెరాడ్స్ అన్నారు. బుధవారం ఆమె నాలెడ్జ్ సిటీలోని డచ్‌కు చెందిన జిబియా సిఎంఐటీ, ప్లానెన్ సాఫ్ట్‌వేర్ సంస్థలను సందర్శించారు. జిబియా సీవోవో కిరణ్ మధు నాపంతులతో కలిసి డచ్ కంపెనీలలో పని చేస్తున్న ఉద్యోగులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తాను తొలిసారిగా హైదరాబాద్‌కు వచ్చానని ఇక్కడ వ్యాపార పెట్టుబడులు విస్తరించేందుకు స్థానికంగా ఉన్న పరిస్థితులను అధ్యయనం చేయడంతో పాటు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి మాట్లాడబోతున్నట్లు తెలిపారు. తమ దేశంలోని పలు వ్యాధులకు 80 శాతం మందులు ఇండియా నుంచే ఎగుమతి అవుతున్నాయని ఇది ఎంతో గొప్పవిషయమని అన్నారు. అదే విధంగా ఐటీ రంగంలో సైతం హైదరాబాద్‌లో గణనీయమైన అభివృాఎద్ధి కనిపిస్తున్నదని అన్నారు. డచ్‌కు చెందిన 20 ఐటీ కంపెనీలు ఇక్కడ ఉన్నాయని ఆమె అన్నారు. జిబియా సీవోవో కిరణ్ మాట్లాడుతూ జిబియా అనే ఈ డచ్ కంపెనీలో 3 వేల మందికిపై ఉపాధి పొందుతున్నారని త్వరలోనే మరింత మందికి ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వ్యాపారవృాద్ధికి కృాషి చేస్తున్నట్లు తెలిపారు.

# పార్టీలో తగిన గుర్తింపు లేదన్న కారణంతో పార్టీని విడుతున్న బాబు మోహన్

**● కిషన్ రెడ్డి వల్లే నాకు పూర్తి అన్యాయం జరిగిందన్న మాజీ మంత్రి బాబు మోహన్ ● ఎంపీగా సేవలు అందించాలని ఉంది**



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తనకు పార్టీలో ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఎంత కష్టపడి పార్టీ కోసం పనిచేసిన గుర్తింపు లేకపోవడం మూలంగానే పార్టీ నీ విడనున్ననాని అందుకు త్వరలోనే రాజీనా మా లేఖను అధిష్టానానికి పంపిస్తానని స్పష్టం చేశారు బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి బాబు మోహన్. భవిష్యత్తులో వరంగల్ ఎంపీగా పోటీ చేస్తానని బాబు మోహన్ అనడం ప్రాధాన్యతను సంతరించుకుంది. బీజేపీ నేత, సినీ నటుడు బాబు మోహన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. పార్టీ లో కిషన్ రెడ్డి తనకు తీరని అన్యాయం చేశారు అని అందుకే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు బుధవారం పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. పార్టీ లోని తాజా పరిస్థితులతో అసంతృాఎప్తికి గురైన ఆయన పార్టీ నుంచి తప్పుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. బుధవారం సోమాజీగూడ ప్రెస్ క్లబ్లో బాబు మోహన్ మీడియాతో మాట్లాడారు. బీజేపీ కోసం తాను చాలా . కష్టపడి నట్టుగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణలోనే కుండా దేశవ్యాప్తంగా ఎన్నికలలో తిరిగి ప్రచారం చేసిన విషయాన్ని ప్రస్తావించారు. పార్టీ నేతలు కొందరు తనను అవమానించారని ఆరోపించారు. ఎప్పటికైనా వరంగల్ ప్రజలకు ఎంపీగా సేవలందించాలని తాను నిర్ణయించుకున్నానని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నుండి తనను పార్టీకి దూరం పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి ఫోన్ చేసిన లిఫ్ట్ చేయడం లేదని వ్యాఖ్యానించారు.

# సమత మూర్తి చిట్ ఫండ్ ఫండ్ నిర్వాహకులను అరెస్ట్ చేసిన పోలీసులు

**సమతమూర్తి చిట్ ఫండ్ కంపెనీలో మొత్తం 120 మంది బాధితులు....**

**చీటీలు వేసి మోసపోయిన బాధితులు పోలీసులను సంప్రదించాలి : డీసీపీ డా.వినీత్**



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : అమాయకుల ఆశలను ఆసరాగా చేసుకుని చిట్టీలు కట్టించుకుని, సకాలంలో చెల్లించని చిట్ ఫండ్ కంపెనీలపై చర్యలు తప్పవని మాదాపూర్ డీసీపీ డాక్టర్ వినీత్ హెచ్చరించారు. మాదాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో సమతమూర్తి చిట్ ఫండ్ కంపెనీ జనాలకు కోట్లాది రూపాయల కుచ్చుటోపీ పెట్టిన నేపథ్యంలో వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బుధవారం డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను డీసీపీ డా.వినీత్ వెల్లడించారు. శ్రీనివాస్, రాకేష్, గణేష్ అనే ముగ్గురు వ్యక్తులు కలిసి సమత మూర్తి అనే పేరుతో చిట్ ఫండ్స్ కంపెనీ ప్రారంభించారని, వీరంతా అమాయకుల నుంచి డబ్బులు వసూలు చేస్తూ ఒక్కొక్కరి నుంచి రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు వసూలు చేశారని తెలిపారు. సమతమూర్తి చిట్ ఫండ్ కంపెనీలో మొత్తం 120 మంది బాధితులు ఉన్నట్లు డీసీపీ వెల్లడించారు. బాధితుల నుంచి రూ. 5 కోట్ల వరకు వసూలు చేశారని, బాధితులు ఇంకా పెరిగే అవకాశం ఉందన్నారు. సమతమూర్తి చిట్ ఫండ్ కంపెనీకి నగరంలో మూడు బ్రాంచ్లు ఉన్నాయని వీటిలో చిట్టీలు వేసి మోసపోయిన వారు పోలీసులను సంప్రదించాలని, బాధితులకు తగిన న్యాయం చేస్తామని అన్నారు. చిట్ ఫండ్ నిర్వహిస్తున్న వ్యక్తులను అరెస్ట్ చేశామని అన్నారు. సమతమూర్తి చిట్ ఫండ్ కేసును ఎకనామిక్ అఫెన్స్ వింగ్ కు బదిలీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ మధ్యకాలంలో చిట్ ఫండ్స్ పేరుతో మోసాలు పెరుగుతున్నాయని, మాదాపూర్ జోన్ లో ఈ మధ్య కాలంలో ఇలాంటివే 7 కేసులు నమోదయినట్లు డీసీపీ వెల్లడించారు. ఇలాంటి చిట్ ఫండ్స్ మోసాలను పోలీసుల దృాఎష్టికి తీసుకురావాలని కోరారు.




కాప్రా, మేజర్‌న్యూస్ : డాక్టర్ ఎఎస్ రావు నగర్ లో నూతన గా ఏర్పాటు చేసిన జోయాలక్కస్ బంగారం షాప్ ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, పార్టీ డివి జన్ అద్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072